మూసాపేటలో మొరాయించిన ఈవీఎంలు

మూసాపేట: మూసాపేట పరిసర ప్రాంతాల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మూసాపేట వార్డు కార్యాలయంలో 174 ఈవీఎం మొరాయించింది. ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు సుమారు 2 గంటల పాటు ఇబ్బంది పడటంతో ఆ ఈవీఎంను పక్కకు పెట్టి కొత్త ఈవీఎంను ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి 8.30 గంటల వరకు పాడైన ఈవీఎంలో ఓట్లు పోల్ అయ్యాయి. అదే విధంగా 197 పోలింగ్ స్టేషన్‌లో అరగంట పాటు ఈవీఎం మొరాయించింది. వార్డు కార్యాలయంలో 171 బూత్‌లో చీకట్లోనే ఓటర్లు ఓటు వేశారు.

ఓటేసిన 112ఏళ్ల భామ


ఓటు వేయటానికి పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఆశమ్మ (112) సంవత్సరాలు

కూకట్‌పల్లి: రిక్షాపుల్లర్స్ కాలనీకి చెందిన కురు వృద్ధురాలు 112 సంవత్సరాలు ఆశమ్మ బూత్ 576లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన పోయి రామరాజ్యం రావాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కలలు కంటూ ఈ సాధారణ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ గెలవాలి.. మార్పు రావాలని అని ఆమె తెలిపారు.

మొదటిసారి ఓటు వేసిన యువత


శ్రీసాయి సూర్య


మేఘన, మానస, సాయి


తన్మయి


తండ్రితో వచ్చి మొదటిసారి ఓటు వేసిన అన్నదమ్ములు


పినిపే ప్రియాంక

మోతీనగర్: అల్లాపూర్, మూసాపేట డివిజన్‌లో జరిగిన ఎన్నికల్లో ఈ ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు వచ్చిన యువతీ, యువకులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా 11రోజుల చిన్నారితో తల్లిదండ్రులు పోలింగ్ కేంద్రానికి చిన్నారితో వచ్చి ఓటు హక్కు వినియోగించుకొని ఓటు హక్కు విలువను అందరికి తెలియచెప్పారు. అదే విధంగా తాను దివ్యాంగుడినైనప్పటికి ప్రతి ఎన్నికలకు క్రమం తప్పకుండా వచ్చి ఓటు వేస్తానని జనప్రియనగర్‌కు చెందిన నాగిల్ల రాజిరెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అన్నదమ్ములు ఒకేసారి వేసి సంతోషం వ్యక్తం చేశారు. కొయ్యాడ సాయి సోహన్‌గౌడ్, ఉదయ్‌కిరణ్‌గౌడ్‌లు వారి తండ్రితో పోలింగ్ కేంద్రానికి వచ్చి మొదటిసారి ఓటు వేయటం తమకు ఎంతో ఆనందం కలిగించింది అన్నారు.

మూసాపేట: మూసాపేటలో సీఎంఏ విద్యార్థి శ్రీ సాయి సూర్య మొదటి సారి పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వినియోగించుకున్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోవటం ఎంత సంతోషంగా ఉందన్నాడు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కును ఉపయోగించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నాడు. మంచి పాలన కోసం, మంచి నాయకుడిని ఎంచుకునేందుకు ఓటే ఆయుధం అన్నాడు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన అభ్యర్థులు


పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని తెలుసుకోడానికి పార్టీల అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఉదయం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలసి పోలింగ్ బూత్‌లను సందర్శించారు. అదే విధంగా కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ ఆయా ప్రాంతాల్లో ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. కూకట్‌పల్లి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు బూత్‌లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పరిశీలించారు.


ఓటింగ్ సరళిని తెలుసుకునేందుకు వెళ్తున్న బండి రమేష్



పోలింగ్ ప్రశాంతం


మూసాపేటలో ఓటు హక్కును వినియోగించుకోవటానికి బారులు తీరిన ఓటర్లు

కూకట్‌పల్లిలో ఓటింగ్ 53.96 %

గత ఎన్నికల కంటే తగ్గిన ఓటింగ్ శాతం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపలేదు. ఉదయం నుంచే నియోజవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మందకోడిగా పోలింగ్ జరిగింది. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు 5.32 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. అదే విధంగా 11 గంటలకు 15శాతం ఓటింగ్ కూడా నమోదు కాలేదు. మధ్యాహ్నం 1 గంట వరకు 22 శాతం మాత్రం ఓటింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. మధ్యాహ్నం తరువాత పోలింగ్ ఇంకా మందకోడిగా సాగింది. 3 గంటల వరకు 32.74 శాతం పోలింగ్ జరగగా, సాయంత్రం 5 గంటలకు 53.96 శాతం పోలింగ్ నమోదయింది.

సమయం	ఓటింగ్ శాతం
ఉదయం 9 గంటలకు	5.32 శాతం
ఉదయం 11 గంటలకు	15శాతం
మధ్యాహ్నం ఒంటి గంటకు	22 శాతం
మధ్యాహ్నం 3గంటలకు	32.74 శాతం
సాయంత్రం 5 గంటలకు	53.96 శాతం



ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ


హనుమాన్‌నగర్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


ఓటేసిన కూకట్‌పల్లి జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్, కుటుంబీకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గురువారం జరుగుతున్న ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, పలు పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్పొరేటర్‌లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారి ఓటు హక్కు వచ్చిన యువకులు ఉత్సాహంగా పలు ఓటింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసి ఆనందోత్సాహాలను చాటుకున్నారు. అదే విధంగా వయోవృద్ధులు, దివ్యాంగులు వాకర్స్, సహాయకులతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఉదయం నుంచి మందకోడిగా సాగిన మధ్యాహ్నం అయ్యేటప్పటికీ ఎక్కువ మంది పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో...

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి డివిజన్‌లలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రజలు, వయో వృద్ధులు ఉదయం నుంచి తరలి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్, బీఆర్‌యస్ నాయకుల మధ్య చిన్నపాటి గొడవలు జరిగినప్పటికి స్థానికులు సర్ది చెప్పి ప్రశాంతమైన వాతావరణం కల్పించారు. ఎల్లమ్మబండ, రిక్షాపుల్లర్స్ కాలనీ, హనుమాన్‌నగర్, తులసీనగర్‌లలో చిన్నపాటి ఘర్షణలు జరగటంతో పోలీసులు కల్పించుకొని చెదరగొట్టారు. కొన్ని ప్రాంతాల్లో మందకోడిగా జరిగినప్పటికి మధ్యాహ్నం సమయం నుంచి ఓటర్లు ఒక్కసారిగా రావటంతో లైనులో నిలవలేక వయోవృద్ధులు, అనారోగ్యానికి గురైన వారు ఇబ్బందులు పడటంతో అక్కడ ఉన్న పోలీస్‌లు దగ్గర ఉండి ఓటు వేయించారు.


భరత్‌నగర్‌లో ఓటర్లకు స్లిప్‌లు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్న వివిధ పార్టీల నేతలు


ఆస్‌బెస్టాస్ కాలనీలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


రామకృష్ణ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలిగ్‌స్టేషన్ వద్ద ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు

ఓటు వేసిన కార్పొరేటర్లు...


ఓటు హక్కును వినియోగించుకున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ కోవెల్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటును వినియోగించుకున్నారు. జబర్దస్త్, బిగ్‌బాస్ ఫేం విశ్వ తన భార్యతో కలసి వల్లబ్‌నగర్‌లోని రామకృష్ణ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాసామ్యదేశంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని అందరూ ఓటు వేయాలని కోరారు.

– ఓల్డ్‌బోయిన్‌పల్లి


ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


జాన్సన్ గ్రామర్ స్కూలులో ఓటును వినియోగించుకున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్


అడ్డగుట్టలో ఓటు హక్కును వినియోగించుకున్న హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు




ఓటు వేసిన కార్పొరేటర్లు నర్సింహ యాదవ్, శిరీష, సబియా బేగం



తక్కువ ఓటింగ్‌పై భిన్నాభిప్రాయాలు..

నియోజకవర్గంలో తక్కువగా ఓటింగ్ పోలవ్వడంపై భిన్నాభిప్రాయాలు ఏర్పడుతున్నాయి. నియోజకవర్గంలో ప్రచారంలో కాంగ్రెస్, జనసేన పార్టీలు ఎంతో ఆసక్తిని కనబరిచినప్పటికీ ఓటింగ్ నమోదులో చతురతను ప్రదర్శించలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటింగ్ పోలింగ్‌కు రాలేదనేది సమాచారం. వ్యతిరేక ఓటింగ్ పోలైన ప్రాంతాల్లో కూడా రెండు పార్టీలు కాంగ్రెస్, జనసేనలు పోటాపోటీగా పంచుకోవటంతో అధికార పార్టీకి అది కలిసొచ్చిందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న కేపీహెచ్‌బీ ప్రాంతాల్లో కూడా బీఆర్‌ఎస్ ముందుకు దూసుకెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది.

జనసేన ప్రచారం చేసినా ఓటు వేయడానికి రాని వైనం

కూకట్‌పల్లి నియోజకవర్గంలో పవన్‌కళ్యాణ్ ప్రచారం చేసినా ప్రాంతాల్లో కూడా ఓటర్లు ఆసక్తిగా ముందుకు రాలేదు. కోస్తా ప్రాంతానికి చెందిన సామాజికవర్గ ఓటర్లు జనసేనకు ప్రచారంలో సంపూర్ణ మద్దతు ఇచ్చినప్పటికీ ఓటింగ్‌లో పాల్గొనలేదనేది కనిపించింది. అదే విధంగా కేపీహెచ్‌బీకాలనీ, మూసాపేట, అల్లాపూర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందని భావించిన కాంగ్రెస్ నాయకులు సంతృప్తిగా లేరని తెలుస్తోంది.

డివిజన్ల వారీగా ఏ పార్టీకి ఎన్ని ఓట్లు...

నియోజకవర్గంలోని కూకట్‌పల్లి, బాలానగర్, బేగంపేట, ఓల్డ్ బోయిన్‌పల్లిలో బీఆర్ఎస్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. మూసాపేట, ఫతేనగర్, అల్లాపూర్, బాలాజీనగర్ ప్రాంతాల్లో సమాన స్థాయిలో ఓట్లు చీలిపోతాయని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. కేపీహెచ్‌బీలో మాత్రం కాంగ్రెస్, బీఆర్‌యస్ నాయకులు ఎవరికి వారే మెజార్టీ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కూకట్‌పల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ తమ ఓటు బ్యాంక్‌ను సంపూర్ణంగా కాపాడుకుందన్నట్లు తెలుస్తోంది.

ఎవరికి వారే ధీమాగా..

ఇదిలా ఉండగా ప్రభుత్వ వ్యతిరేక ఓటును పూర్తి స్థాయిలో ఓటింగ్ రాలేదని ప్రచారం రావటంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నాయకులు కూడా తాము విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు జనసేన పార్టీ అభ్యర్థి నిశ్శబ్ద విప్లవం సృష్టిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఓటేసిన దివ్యాంగులు, వృద్ధులు








ఓటేసిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు


ఎమ్మెల్సీ నవీన్‌కుమార్


పన్నాల హరీష్‌రెడ్డి


కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి డా. సత్యం శ్రీరంగం కుటుంబ సభ్యులు


సతీష్ అరోరా


మధుసూధన్ రెడ్డి


ఓటు హక్కు వినియోగించుకున్న సాయి అలేఖ్య సంస్థ నిర్వాహకురాలు అరుణ అశోక్

కుటుంబ సమేతంగా ఓటు..


రామకృష్ణ స్కూల్‌లో ఓటు వేసి విశ్వ దంపతులు


సదాశివ స్కూల్‌లో.. వీరస్వామి దంపతులు